భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 290 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 15 అక్టోబర్ 2024




## ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్:అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి వెళ్లిన రేవంత్..సంస్థ పురోగతిపై అక్కడి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.




# రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన..!

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టకపోగా, పేదల ఇల్లు కూలుస్తుందని కేంద్రం బొగ్గు గనుల మంత్రి, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ మహానగర పాలక సంస్థ 16 వ డివిజన్ ధర్మారం లోని వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. బీజేపీ పార్టీలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీలను వేస్తామని, ఈ ప్రక్రియలో ఒక సంవత్సరం ఆలస్యంగా నమోదు కార్యక్రమం చేపట్టామని, ఇప్పటివరకు 15 లక్షల సభ్యత్వాలను నమోదు చేశామన్నారు. ఇంకో రెండు నెలలు అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అవుతుందని, కానీ కాంగ్రెస్ ప్రకటించిన ఏ ఒక్క పథకం ఆచరణకు రాలేదని విమర్శించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం శాఖ తప్పా,ఏ ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. రైతుబంధు పేరు మార్చారు.. కానీ ఏ బంధు పడలేదని, మహిళ లకు ప్రతి నెల రూ. 2500 అకౌంట్లో వేస్తామని ఇంతవరకు ఆ పథకాన్ని అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా కొనసాగుతుంది. మిగులు బడ్జెట్ ఉన్న ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అధోగతి పాలు చేశాడని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాలనను కొనసాగిస్తున్నాడని దుయ్యబట్టారు. తలా తోక లేని మాటలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా పరిపాలిస్తున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ధర్మారావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,ఎడ్ల అశోక్ రెడ్డి,చందుపట్ల కీర్తి రెడ్డి, పరకాల శాసనసభ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్, నాయకులు పెసరు విజయ చందర్ రెడ్డి,గోగుల రాణా ప్రతాప్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో అతిషి భేటీ

● సీఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

## ఏం ఆశించి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారు: కేటీఆర్




**హైదరాబాద్:అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్)** వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ అంతర్ధానమవుతుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఓ వైపు మూసీ నదికి ముఖ్యమంత్రే మరణశాసనం రాస్తూ..మరోవైపు సుందరీకరణ ప్రాజెక్టు చేపడతారా?అని ప్రశ్నించారు. పదేళ్లు ఒత్తిడి చేసినా రాడార్ స్టేషన్‌కు భారాస ప్రభుత్వం ఒప్పుకోలేదని, ఏం ఆశించి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతోందని నిలదీశారు. దామగుండం రాడార్ స్టేషన్‌ను భారాస వ్యతిరేకిస్తోందని, స్టేషన్‌కు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు.

## సమాజ శ్రేయస్సులో సంస్థల పాత్ర

2లో

ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్




# కుల గణనకు గ్రీన్ సిగ్నల్..!!




- రెండు మాసాల్లో పూర్తి చేయాలని ఆదేశాలు
- బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీల కులగణన
- జనవరిలో స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కులగణన సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. దీంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నారు. దసరా పండుగ ఒక్కరోజు ముందే ప్రభుత్వం కులగణన సర్వేకు సంబంధించి జీవో నంబర్ 18 విడుదల చేయడంతో ఆశావహుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. దసరా పండుగ రోజున తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు గ్రామాల్లో పెద్దఎత్తున తమ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందరి దృష్టిని ఆకర్షించే విధంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతేగాకుండా తమ అనుచర గణానికి దావత్‌లు ఇవ్వడంతో పాటు ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. బీసీ కులగణన చేయనిదే గ్రామ పంచాయతీ ఎన్నికలను గానీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను గానీ నిర్వహించ వద్దని ప్రతిపక్ష బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలతో పాటు బీసీ సంఘాలు సైతం పట్టుబట్టాయి. అంతేకాకుండా ఈ విషయమై బీసీ సంఘం నాయకులు హైకోర్టును సైతం ఆశ్రయించారు. హైకోర్టు కూడా బీసీ కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. కోర్టు సూచనల మేరకు ప్రభుత్వం కూడా కుల గణన పూర్తయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని భావించింది. బీసీ కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టింది. అయితే బీసీ కుల గణనపై ఆయా రాష్ట్రాల్లో అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ అధికారులను పంపించింది. అధ్యయనం చేసిన వివరాలను ప్రభుత్వానికి అప్పగించడంతో కుల గణనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

### ప్రణాళిక శాఖకు బాధ్యత అప్పగింత..

కుల గణన బాధ్యతను ప్రణాళిక శాఖకు

వివరాలు 2లో

## కార్యకర్తల అత్యుత్సాహం వల్లే కొండా సురేఖ, రేవూరిల వివాదం

- ఆ నేతల మధ్య ఎలాంటి వివాదం లేదు
- టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్:అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా సురేఖ, రేవూరి వివాదంపై టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వారిద్దరి మధ్య జరిగిన వివాదం తన దృష్టికి వచ్చిందని, అయితే ఇది కార్యకర్తల అత్యుత్సాహంతో వచ్చిన సమస్యే కానీ, నేతల మధ్య ఎలాంటి వివాదం లేదని ఆయన చెప్పుకొచ్చారు. మంత్రి కొండా సురేఖతో పాటు ఎమ్మెల్యే రేవూరి ప్రభాకర్ రెడ్డితో కూడా తాను మాట్లాడానని, చర్చలతో వివాదం ముగిసిందని ఆయన ప్రకటించారు.

వివరాలు 2లో

## త్వరలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం: మంత్రి సీతక్క



**హైదరాబాద్:అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల జాబ్ పోర్టల్‌ను ఆమె ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖలో 10 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులు జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే అర్హత ప్రకారం ఉద్యోగాలు వస్తాయన్నారు. సంక్షేమ నిధుల్లో వారికి ఐదు శాతం కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రైవేటు ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాల్లోనూ రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. దివ్యాంగుల పరికరాల కోసం బడ్జెట్‌లో రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. త్వరలో వారికి సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని సీతక్క తెలిపారు.

## డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి..

- క్యాట్‌లో ఐఏఎస్ అధికారుల పిటిషన్లు



# ఇందిరమ్మ ఇండ్లకు ముహూర్తం ఖరారు

- మొగుళ్ళపల్లిలో ఆదర్శ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల ఎంపిక

**మొగుళ్లపల్లి,అక్టోబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ ఆదేశానుసారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృత్వంలో మొగుళ్ళపల్లిలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామ కమిటీల ఎంపిక నియామకమైంది. దీంతో మొగుళ్ళపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు ముహూర్తం ఖరారైంది. కాగా నూతనంగా ఎంపికైన ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు ప్రజల ఆదేశానుసారం మొగుళ్ళపల్లిలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలందరినీ గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో అర్హత కలిగిన నిస్వార్థ సేవకులు ఇంద్రమ్మ గ్రామ కమిటీకి సభ్యులుగా ఎన్నికయ్యారు. గ్రామ కమిటీలో ఎంపికైన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, గౌరవ అధ్యక్షులు పడిదల ప్రకాష్ రావు మరియు క్యాతరాజు విజయ, మోరే రమాదేవి, బండారి కొంరయ్యలను నియమించినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రకటించారు. ఈ నియామకంతో గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదల బతుకులు మారుతాయని ఆయన ఆశాభావం తెలిపారు.

# సీనియర్ పాత్రికేయులు నాయకపు సుభాష్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీనియర్ జర్నలిస్ట్, ఆత్మీయ సోదరుడు నాయకపు సుభాష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ఉదయం తీవ్ర గుండె పోటుకు గురై చికిత్స పొందుతూ మరణించడంతో భీమారంలోని వారి స్వగృహానికి వెళ్లి అయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలపై అంకిత భావంతో పని చేసే వారని, అలాంటి వ్యక్తి నేడు అకాల మరణం చెంది మన మధ్య లేడు అనే నిజాన్ని నమ్మలేక పోతున్నట్లు తెలిపారు. వృత్తి పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో సానిహిత్యంగా ఉండే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# వరల్డ్ ఎగ్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో కోడిగుడ్ల పంపిణీ



**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని వరల్డ్ ఎగ్ డే సందర్భంగా లంచ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లలు నిరుపేదలకు కోడిగుడ్లు పంపిణీ చేశారు. అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన స్థానిక అమ్మాపురం రోడ్డులో గల పిల్లలకు మరియు గృహిణులకు ఎగ్స్ (కోడిగుడ్ల )వితరణ చేసి ఎగ్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి ప్రతిరోజు ఒక బాయిల్డ్ ఎగ్ లో తిన్నట్లయితే పోషక విలువలు పెంపొంది పిల్లల పెరుగుదలకు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అధ్యక్షులు నవీన్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి లయన్ శంకర్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు: సిపిఐ ఎంఎల్ లిబరేషన్

**చిట్యాల, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు,ముఖ్యంగా అణగారిన ప్రజానీకానికి అత్యంత తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ భూపాలపల్లి పార్టీ ఆఫీసులో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవిత కాలం అణగారిన ప్రజల హక్కుల గొంతుకగా పౌర హక్కుల నాయకుడిగా ప్రజా సమస్యలను తన కలం ద్వారా నవతరం విద్యార్థి లోకానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్పిన గొప్ప మహోన్నత మానవత్వం కలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. అనారోగ్య సమస్యతో తుది శ్వాస విరవడం భారత విప్లవోద్యమాలకు తీరని లోటుగా ఆయన ఆయన అభివర్ణించారు. పీడిత,తాడిత ప్రజల హక్కుల కోసం పనిచేయడం నేరమైతే స్వతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వలస పాలనను ఎదిరించిన ఎందరో త్యాగధనులను ఆనాటి పాలకులు దేశద్రోహులు అన్నారని నేడు మనం వారిని దేశభక్తులుగా కీర్తిస్తున్నామన్నారు. రాజ్య హింసకు వ్యతిరేకంగా పరిపాలనా సౌలభ్యం ప్రజలకు చేరువ కావాలని ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న భూమిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పన్నాగాలను బయటపెట్టిన సాయిబాబాను నిర్బంధించి అనేక రకాల హింసలకు గురి చేశారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఫాసిస్టు పాలకుల నిర్బంధాలను ,అవరోధాలను అధిగమించిన సాయిబాబా అనారోగ్య సమస్యలను ఎదిరించలేక హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ మరణించారని అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో భూమి, భుక్తి విముక్తి పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు . సిపిఐ ఎంఎల్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్ రాకేష్ రవి పాల్గొన్నారు.



# స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డిని, వైస్ చైర్మన్ నూకల ఐలయ్యతో పాటు డైరెక్టర్లను శాలువాలాతో పూలమాలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. మరో 2 రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు వేసుకోబోతున్నామని పేర్కొన్నారు. ఈ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే పాతవారికి, కొత్తవారికి సమన్యాయం చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఉండబోతున్నాయని తెలియజేశారు. రానున్న రోజుల్లో పదవుల్లో, అభివృద్ధి పనుల్లో, ప్రభుత్వ పథకాల్లో మొదటి నుండి కాంగ్రెస్ జెండాను మోసిన వారికే న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అభివృద్ధి పథకాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన 15 ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పార్టీ మారనన్నారు. నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని అన్నారు. కేంద్ర రాష్ట్ర కమిటీలు కడియం శ్రీహరి పార్టీలోకి రావాలని నన్ను ఆహ్వానించడం జరిగింది. ఏఐసీసీ, పీసీసీ ఆహ్వానం మేరకు పార్టీలోకి వచ్చానని తెలియజేశారు. పైరవీలు, లాబీలు చేసే వారికి నా దగ్గర అవకాశాలు రావని, ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కృషి చేస్తున్న వారికి అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే కడియం స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఎజెండాతో ముందుకు వెళుతున్నానని, ప్రతి గ్రామంలో కడియం శ్రీహరి గారి మార్క్ కనిపిస్తుందన్నారు. త్వరలో నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు వస్తాయని, టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు చేసుకొని పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రైతులు, వ్యాపారులు మార్కెట్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులను వ్యాపారులను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు రైతుల దగ్గర ముక్కు పిండి వసూల్ చేశారన్నారు. మిల్లర్ల దగ్గర కమీషన్లు వసూలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు రుణమాఫీ చేసి నిజమైన ప్రజా పాలన చూపించింది కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన సేవలు అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్దుడు చూపిన మార్గంలో నేటి యువత ప్రయాణించాలి

- AYS రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



**చిట్యాల, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారు బౌద్ధ మతాన్ని స్వీకరించిన రోజును పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ హింస వలన ప్రాణాలు కోల్పోతాం అహింస వలన ప్రేమను మనుషులు స్వేచ్ఛగా జీవించవచ్చని చెప్పిందే బౌద్ధం కనుక “అశోక చక్రవర్తి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు బౌద్ధ మతాన్ని స్వీకరించారని చెప్పారు. మహా బోదిసత్వ గౌతమా బుద్ధుని బోధనలు సూచనలు నచ్చి అశోక చక్రవర్తి 5268 సంవత్సరాల క్రితం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు 1956 అక్టోబర్ 14న నాగాపూర్ లో 5 లక్షల మందితో బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ఈ బౌద్ధం చాలా ఉపయోగపడుతుందన్నారు. మొట్టమొదటి సారిగా అశోక చక్రవర్తి హింసను వదిలి అహింస మార్గాన్ని ఎంచుకోని బౌద్ధాన్ని స్వీకరించాడని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు కనకం తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొంరు నాయకులు దబ్బెట రవి ముసాపురి నరేష్ గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన జర్నలిస్ట్‌ను కోల్పోవడం చాలా బాధాకరం

- మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజాయితీ, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ సుభాష్ ని కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సుభాష్ పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటీవల పరమపదించిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సుభాష్ మృతి తీరని లోటు

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా శాఖ సంతాపం



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయకపు సుభాష్ సోమవారం అకస్మిక గుండె పోటుకు గురై మృతి చెందారు. సుభాష్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య తీవ్ర సంతాపం తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సుభాష్ అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. జర్నలిస్టు యూనియన్ నాయకునిగా కొనసాగుతూనే పాత్రికేయునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి సమాజానికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన పోలీసులు



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ముల్కలపల్లిలో యువకుడు తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఘటన మొగుళ్లపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు ముల్కలపల్లి గ్రామానికి చెందిన.ఓనపాకాల రాజు, ( 21 ) ప్రైవేట్ ఎంప్లాయ్ కాగా , తన స్వగ్రామం ములుకలపల్లిలో ఫోన్ కనిపించకుండా పోవడంతో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి పిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన ఎస్సై తన సిబ్బందితో కేవలం రెండు గంటల్లో మొబైల్ ఫోన్ వెతికి పట్టుకొని ఆ యువకునికి అప్పగించడం జరిగింది. అతి తక్కువ సమయంలో తన ఫోన్ వెతికి పట్టుకొని అప్పగించినందుకు యువకుడు ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసాడు.

# ఏకగ్రీవంగా ఇందిరమ్మ గ్రామ కమిటీ ఎన్నిక

- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు క్యాతరాజు రమేష్



**మొగుళ్ల పల్లి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో. సోమవారం రోజున భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం. కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతారాజు రమేష్, ఇందిరమ్మ గ్రామ కమిటీని ప్రకటించారు. మొగుళ్ళపల్లి గ్రామ శివారులోని సమ్మక్క సారాలమ్మ ఆలయ ప్రాంగణంలో. ఇందిరమ్మ గ్రామ కమిటిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తల సమక్షంలో. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందిరమ్మ గ్రామ శాఖ సభ్యులుగా క్యాతరాజు విజయ రమేష్ బీసీ మహిళా, మోరే రమాదేవి జయపాల్ జనరల్ మహిళా, నడిగోటి రాము బీసీ జనరల్, పడిదల ప్రకాష్ రావు జనరల్, బండారి కొమురయ్య ఎస్సీ జనరల్ ఇందిరమ్మ గ్రామ కమిటీగా ఐదుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కె రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఏలేటి శివారెడ్డి, మల్సాని రాజేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, ఎర్రవెల్లి పున్నం చందర్ రావు, మోరే జయపాల్ రెడ్డి గుర్రపు అన్నారెడ్డి బండారి బిక్షపతి మంగళపల్లి శ్రీనివాస్ నీరటి మహేందర్, దేవనూరి నరేష్ వనం తిరుపతి, వీణవంక సునీల్ పాల్గొన్నారు.

# అలువాల విష్ణును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**రామడుగు, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందినఅల్వాల విష్ణు దంపతులు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.చికిత్స పొందుతున్న వీరిని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు. యువజన సంఘం నాయకులు తదితరులుఉన్నారు.



## తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి: కరీంనగర్ జిల్లా కలెక్టర్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతినిత్యం తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, తద్వారా చేతుల అపరిశుభ్రత వల్ల వచ్చే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సూచించారు. అక్టోబర్ 15న ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 'బ్యానర్'ను ఆమె ఆవిష్కరించారు. 'ఆరోగ్య భద్రత' అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ఆధ్వర్యంలో శివాలయంలో అన్న ప్రసాద వితరణ



**తొర్రూర్ ప్రతినిధి, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని శివాలయంలో దుర్గామాత పేరుతో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన 14 సోమవారం దేవీ నవరాత్రుల సందర్భంగా స్థానిక తొర్రూరు శివాలయం లో ప్రతిష్ఠించిన దుర్గామాత దగ్గర అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ కోశాధికారి లయన్ శంకర్ ఆర్థిక సహాయంతో 50 కేజీల నాణ్యమైన బియ్యాన్ని అన్న ప్రసాద వితరణ కొరకు యువనైనది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ కోశాధికారి లయన్ శంకర్ పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారదను కలిసిన పిసిడబ్ల్యూ న్యూస్ పాత్రికేయుడు...



**రామడుగు, అక్టోబర్ 14 (పీసీడబ్ల్యూన్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల పిసి డబ్ల్యూ న్యూస్ పాత్రికేయులు మహమ్మద్ రజాక్ రామడుగు మండలం వెదిర నివాసంలో రాష్ట్రమహిళా కమిషన్ నేరెళ్ల శారద ఆంజనేయులు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు స్టేషనరీ, నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం...

**కరీంనగర్ జిల్లా,అక్టోబర్ 14 (పీసీడబ్ల్యూన్యూస్):** ఈరోజు మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండ కౌశిల్ పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క తల్లిదండ్రులు పిల్లలకు నోట్ బుక్స్ స్టడీ మెటీరియల్ బ్లైండ్ పీపుల్ కి నిత్యవసర సరుకులు (150) మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలంస్వప్న శ్రీనివాస్ బండ శ్రీదేవి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌కు సన్మానం చేసిన జనాబ్ గాయసుద్దీన్



**హుజూరాబాద్, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజు ఉదయం హుజరాబాద్ పట్టణంలో ఎం ఎం హుస్సేన్ భవనములో కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ జనాబ్ గయాసుద్దీన్ ముఫ్తి ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో ఇటీవల జరిగిన హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ జరిగిన ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా జనాబ్ గయాసుద్దీన్ ముఫ్తి వచ్చి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు శాలువాతో పుష్పగుచ్చాలతో సన్మానం చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసినారు గతము నుండి ఇప్పటివరకు హుజురాబాద్ జామే మజీద్ ఈద్గా కభరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఐదోసారి ఎన్నికలలో గెలిచి అధ్యక్షునిగా కొనసాగటం చాలా సంతోషమని ఎప్పటికీ ముస్లిం ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతూ ముస్లింల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తున్నారు.మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ లాంటి వ్యక్తి కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మజీద్ అండ్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కొనసాగుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో ఉన్న మజీద్ ఖబరస్తాలకు సంబంధించిన ఎన్నో సమస్యలను అధికారుల ప్రజా ప్రతినిధుల మరియు మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్లి ఎన్నో సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసిన వ్యక్తి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అని వారు చెప్పారు హుజురాబాద్ డివిజన్ మజీద్ అండ్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కొనసాగుతూ ఇక్కడ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ముస్లింల సమస్యలను మరియు మజీద్ స్థలాల కొరకు ఈద్గాల ప్రహరీ గోడలకు కబ్రిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడల కొరకు గతంలో కూడా ప్రభుత్వాల ద్వారా ఎన్నో నిధులు మంజూరు చేయించిన ఘనత కూడా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కె దక్కిందాని జనాబ్ గయాసుద్దీన్ ముఫ్తి తెలిపినారు ఇలాంటి వ్యక్తి హుజురాబాద్ పట్టణానికి జామి మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఉండటం చాలా సంతోషం అని మహమ్మద్ గయాసుద్దీన్ ముఫ్తి అన్నారు కరీంనగర్ పట్టణము నుండి ఎన్నో కార్యక్రమాలు ఎన్నో పనులు వదులుకొని వచ్చి నాకు ఇంత మంచి సన్మానం చేసినందుకు ముఫ్తి గయాసుద్దీన్ కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం- నియోజకవర్గం కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, అక్టోబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డి నియామకం.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రానికి చెందిన ఎడ్ల జోగి రెడ్డి గత రెండు దశాబ్దాల క్రితం తెలంగాణ ఉద్యమం పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ పోరాట సమయంలో అనేక మంది మహానేతలు, నాయకులతో కలిసి ఉద్య మంలో పాల్గొని చురుకైన పాత్ర పోషించారు. తెలం గాణ ఉద్యమంలో ఎడ్ల జోగిరెడ్డి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూరు నియోజక వర్గం కన్వీనర్ గా ఎడ్ల జోగి రెడ్డిని నియామకం చేసినట్లు సోమవారం పత్రిక ప్రకటనలు ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల జోగిరెడ్డి మాట్లాడుతూ...నా నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకు లకు, జిల్లా బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం పుట్టి దాదాపు 23 ఏళ్లు పూర్తిగా అయ్యింది అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అస లైన తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరులు వారి కుటుంబాలను విస్మరించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు, అమరవీరులు, ఉద్యోగ సంఘాలతో పాటు కుల,మతాలకతీతంగా సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో చురు కైన పాత్ర పోషించిన మహానేతలు, అమరవీరులు, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులను విస్మరించిందన్నారు. దాని ఫలితమే ఇటీవల టి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందని అన్నా రు. కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తెలం గాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులు, అమరవీరులు వారి కుటుంబాలు, నాయకులను, కార్యకర్తలను, జర్నలిస్టులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి,అన్ని రకాలుగా సహాయ, సహకా రాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సన్న రకం వరి సాగుపై మక్కువ చూపాలి

● రైతులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, అక్టోబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** సన్న రకం వరి సాగుపై రైతులు మక్కువ చూపాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సత్యనారాయణ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని, సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడుతున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగుపై దృష్టి సారించాలని కోరారు. సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు.రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకాల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతుల డిమాండ్ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని, ఒకవేళ ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలకపల్లి రాజు, కృష్ణబాబు,నాయకులు బి. రాజు, జ్యోతి, శ్రీధర్ కొండలరావు, తిరుపతిరెడ్డి, కే సంపత్, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, బి. సుధాకర్, మామిడి అనిల్, డీ.లింగారెడ్డి, పి చిరంజీవి, అంకూస్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి సిగ్గుచేటు...

● తక్షణమే పెండింగ్ ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి ● కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షోభంలో విద్యారంగం ● ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్..



**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సిగ్గుచేటని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు విసిగి పోయిన విద్యాసంస్థలు బంద్ బాట చేపట్టడం చూస్తుంటే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అసలు విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉందా అని అన్నారు తక్షణమే భేషరతుగా ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేసి యాజమాన్యాలను ఆదుకోవాలని గాడి తప్పిన విద్యా వ్యవస్థను వృద్ధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న వ్యతిరేక స్వభావం స్పష్టంగా కనిపిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారంలో లేనప్పుడు ఒకలా అధికారం వచ్చాక మరోలా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఉందని తక్షణమే తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని హెచ్చరించారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా స్కూటీలు ల్యాప్ టాప్ లు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ కనీసం చదువుకోవడానికి చదువు చెప్తున్న కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను అప్పులు తీసుకువచ్చి ఇబ్బందులకు గురవుతున్న ప్రైవేటు జూనియర్ డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలను బతికించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సత్తు మల్లేశం...

● ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్..



**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్గా సత్తు మల్లేశం ఈరోజు జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలోని తన ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వగా పదవి బాధ్యతలు స్వీకరించినారు, అనంతరం పలువురు కాంగ్రెస్ శ్రేణులు సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకి, మేడిపల్లి సత్యంకి, విజయ రమణారావుకి, పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్ కుమార్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, కామ్రెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, మాదాసు శ్రీనివాస్, రోళ్ళ సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మంద మహేష్, ముద్దసాని రంగన్న, పెద్ది తిరుపతి, బుర్ర హరీష్ గౌడ్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, మారుతీ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిది,అక్టోబర్14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండిదరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామానికి చెందిన రాజశ్రీ అంజన్న నిరుపేద అయిన తనకు గృహనిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లిపట్టణం హనుమాన్ మందిర్లో పూజారిగా పనిచేస్తున్న మనీష్ కుమార్ మిశ్రా తనకు ఇంటి స్థలం ఉందని తనపై ఆధారపడినకుటుంబ సభ్యుల పోషణ, పిల్లల సంరక్షణ కొరకు నిరుపేద అయిన తనకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయంఅందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లిపట్టణంలోని స్మశాన వాటిక, బజార్ ఏరియా, పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో రహదారులకు అడ్డంగా ఉన్న అక్రమనిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దండేపల్లి మండలం మామిడిపల్లిగ్రామానికి చెందిన ఎల్తపు శంకరయ్య తనకు గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, పట్టాదారు పాస్ పుస్తకంలో భూమివిస్తీర్ణం తక్కువగా నమోదు కావడంతో పాటు ఇతరుల పేరిట తప్పుగా రికార్డు అయి ఉందని, ఈ పొరపాటును సవరించితనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లిసుధాకర్ తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, తనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి సంస్థ వారుఆధీనంలోకి తీసుకు న్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిఅధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టడానికి విలువ ఏది?

**● సమాచార హక్కు చట్టానికి నేటితో 20 సం॥లు**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, అక్టోబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం నుంచి జవాబు దారి తనం, పారదర్శకత కోరుకునే ప్రజలకు గొప్ప వరం సమాచార హక్కు చట్టం. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై నమ్మకం పూర్తిగా సన్నగిల్లే ప్రమాదం , ఉన్నది. అమలులో లోపాల వల్ల ఇది క్రమంగా నీరు గారి పోతుంది. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి నేటికీ 19 ఏళ్లు పూర్తయి 20వ సంవత్సరంలోకి వెళుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినప్పుడు అక్కడ నయం దక్కక ఆవేదనకు అవమానానికి గురయ్యే పరిస్థితులు సాధారణమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సమాచార హక్కు చట్టం దేశంలో మొట్టమొదటిసారి ప్రశ్నించే హక్కును సామాన్యుడి చేతికి ఆయుధంగా అందించింది. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల కర్తవ్యం అని అది ఉద్ఘాటించింది. వ్యక్తి గౌరవాన్ని పెంపొందించింది. ప్రభుత్వం గుప్పిట్లో ఉన్న సమాచారాన్ని, ప్రజలకు అందించాల్సిందేనని తేల్చి చెప్పింది. దేశ పౌరులు సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవడమే కాక అవినీతిని ఎండ గట్ట గలిగారు కూడా. ప్రజలకు ఏ అంశాలకు సంబంధించిన సమాచారం నిరాకరించవచ్చో, చిన్న మినహాయింపుల జాబితాను. సహా చట్టం పేర్కొంది. అవి మినహా మిగిలిన ఏ విషయం పైన అయినా పౌరుడు సమాచార%శీ% పొందగలిగే హక్కును కల్పించింది. పారదర్శకతను పెంపొందించే విషయంలో ప్రపంచంలోనే అత్యుత్తమైయిందని , మన సహా చట్టం ఖ్యాతి పొందింది. అయితే అమలులో లోపాలు దీన్ని సుపరిపాలన సాధనంగా తీర్చిదిద్దడంలో అడ్డంకిగా మారాయి. పౌరుడు కోరిన ప్రభుత్వ సంబంధ సమాచారం ఏదైనా అతనికి పూర్తిగా అందించాలని సహా చట్టం నిర్దేశిస్తుంది. దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సరియైన కారణం చూపకుండా నెల రోజుల్లోగా అందించని అధికారి వ్యక్తిగతంగా జరిమానా చెల్లించాలి అని సమాచార చట్టం చెబుతుంది. ఒక ప్రభుత్వ విభాగం నుంచి కోరిన సమాచారం అందనప్పుడు అదే విభాగానికి చెందిన ఉన్నత అధికారికి అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉంది. అప్పిలేట్ అధికారి సంతృప్తి కరమైన సమాచారం అందించని పక్షంలో రెండో అప్పులు చేసు కోవటానికి సమాచార కమిషన్లు ఏర్పాటు అయ్యాయి. తమ ఆదేశాలు అమలు అయ్యేందుకు వీలుగా కమిషన్ తగినన్ని అధికారాలను సా చట్టం దాఖలు పరిచింది. సమాచార కమిషనర్ల నియామకంలో పారదర్శకత లోపించింది. అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి అనుకూలురైన వారిని, రిటైర్ అయిన ఉద్యోగులను ఈ పదవిలో కూర్చో పెడుతున్నారు. దాంతో పరిపాలనలో పారదర్శకతపై సరియైన అవగాహన, ఆసక్తి లేని అనేకులు సమాచార కమిషనర్లు అవుతున్నారు. సర్వీసులో ఉండగా పెద్దలకు అనుకూలంగా వ్యవహరించిన ఉన్నత ఉద్యోగులు రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా సమాచార కమిషన్లు దిగజారి పోయాయన్న అపవాదు ఉంది. సమాచారం కోరుతూ ఉన్నందుకు గల కారణాలను పౌరుడు వెల్లడించాల్సిన అవసరం లేదని చట్టం స్పష్టంగా చెప్తుంది. దాన్ని గాలికి వదిలేసి నీకు సమాచారం ఎందుకు కావాలని, సమాచార కమిషన్లు పౌరుణ్ణి అడగడం ప్రారంభించాయి. పౌరుడి సమాధానం రుషించనప్పుడు సమాచారం అందించేందుకు నిరాకరిస్తున్నారు. సమాచార హక్కు చట్టం అమలుపై ఆసక్తి ఉంది. ప్రభుత్వ అధికారులు ఈ చట్టాన్ని తేలిగ్గా తీసుకోవడం మొదలుపెట్టారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పౌర్లు సమాచార హక్కు చట్టం పై నమ్మకాన్ని కోల్పోతారు. దీనితో అవినీతి పెరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వా రికార్డు లోని సమాచారం ప్రజా సంబంధ కార్యకలాపాల గురించే ఉంటుంది. అలాంటి సమాచారం పౌరుడి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందా! లేదా అన్నది సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ నిర్ణయించాలి. గోపిక అంటే వ్యక్తి ఇంటి వ్యవహారాలు. దేహానికి సంబంధించిన సమాచారం, లైంగిక ఇష్ట ఇష్టాలను గురించింది. అనేక కేసుల్లో వ్యక్తిగత గోప్యత పేరుతో, పలువురుఅధికారులు,సమాచార కమిషనర్లు పౌరుడికి సమాచారం అందకుండా నిరోధిస్తున్నారు. ఇది న్యాయ, రాజ్యాంగ, సమ్మతం కాదు. ఈ ధోరణి 19(1)(ఏ ) అది కరణం కింద పౌరులకు సంక్రమించిన మౌలిక హక్కులకు విగుతం కలిగిస్తుంది. పౌరులు మీడియా సహా చట్టాన్ని కాపాడుకోవడానికి పూనుకోవాలి. ఈ శాసనం సమాచార నిరోధ చట్టంగా మారిపోయే రోజు ఎంతో దూరంలో లేదు. పెండింగ్ కేసులు దేశంలో పలువురు సమాచార కమిషనర్లు వారానికి 40 గంటలు పనిచేయడం లేదు. చాలావరకు కేసుల పరిష్కారం ఆమోదయోగంగా ఉండటం లేదు. కమిషనర్లలో అత్యధికులు నెలకు 50 నుంచి 100 కేసులు మాత్రమే పరిష్కరిస్తున్నారు. నిజానికి ఒక్కొక్క కమిషనర్ నెలకు 400 నుంచి 500 వరకు కేసులను పరిష్కరించాలి. మన దేశంలోని హైకోర్టులో అధిక భాగం నెలకు 200 వరకు కేసుల వాదనలు వింటున్నాయి. వాటి మాదిరిగా కనీసం నెలకు 200 కేసులు పరిష్కరించాలన్న లక్ష్యాన్ని సమాచార కమిషనర్లు ప్రమాణంగానిర్ణయించుకోవాలి. సహా కమిషన్లలోను కోర్టుల మాదిరిగా పెండింగ్ కేసులు పేరుకు పోతున్నాయి ఆరు నెలల నుంచి నాలుగేళ్ల వరకు పెండింగ్ లో ఉన్న ఆర్జీలు అనేకం. గత ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్య ధోరణి వహించి సమాచార కమిషనర్లను నియమించకుండా నీరు కార్చింది. గత ప్రభుత్వం పదవ తరగతి పుస్తకంలో సమాచారం చట్టం గురించి ఉన్న పాఠ్యాంశాన్ని తొలగించింది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార సమాచార హక్కు చట్టాన్ని పదవ తరగతి పాఠ్యాంశంలో చేర్చాలని, మరియు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సమాచార హక్కు చట్టాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సహా ఉద్యమకారులు అందరూ వినపత్రం సమాచార కమిషనర్లు నియమించుటకు నోటిఫికేషన్ జారీ చేసి, 700 దరఖాస్తులు రాగా అందులో 21 మందిని పరిశీలించి, ఏడుగురు కమిషనర్లను నియమించుటకు ప్రభుత్వం కసరస్తు చేస్తుంది. ఈ కమిషనర్లను వెంటనే నియమించిసమాచార హక్కు చట్టాన్ని, ముందుకు తీసుకెళ్లడానికి, ప్రభుత్వం చోర తీసుకోవాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టిఐ కామ్ పెన్ తెలంగాణ. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామి రెడ్డి కోరినారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రావుల రాజేశం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పచారకర్త తులసి లక్ష్మణమూర్తి,.. కరీంనగర్ బాధ్యులు ఆకుల రాజేశ్వరరావు, సహా సభ్యులు గూడూరు చైతన్య రెడ్డి,బండ లక్ష్మారెడ్డి గారు, చందు శేఖర్ గారు, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, ఇరమళ్ళ సురేందర్ రెడ్డి గారు, దొమ్మటి బాబు గారు, మరియు మాసం సుధాకర్ పల్లెల దేవరాజ్ వీణవంక మండల్ కన్వీనర్ బా గూటం సమ్మిరెడ్డి గారు,..మొదలగు వారు పాల్గొన్నారు.

## నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు మధ్యలో ఇరుకున్న లారీ రాకపోకలకు తీవ్ర అంతరాయం



**బీర్కూర్, అక్టోబర్ 14(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని రెండు వరుసల రహదారి పనుకు నత్త నడకన కొన సాగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు ఆగిపోవడం వల్ల వరి కోతల కారణంగా వడ్ల సీజన్ ఉండడం వల్ల రహదారి పై రాకపోకలు భారీగా పెరిగాయి.దీని వల్ల ఓ లారీ రోడ్డు మధ్యలోనే ఇరుక్కుపోయింది.రోడ్డు మధ్యలో ఎత్తు పెంచి రెండు వైపుల వంపు ఉండడం వల్ల లారీ మధ్యలో కదలలేని పరిస్థితుల్లో ఉండి పోయింది.దీని వల్ల ట్రాఫిక్ జామ్ అయింది.రోడ్డు పనులు సగంలో ఆగిపోవడం వల్ల రోడ్డు పై నీరు చల్లక పోవడం వల్ల దుమ్ము దూలి వల్ల ఆరోగ్యం చెడిపోతుందని వాహనదారులు దుకాన సముదాయ యజమానులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తొందరగా రోడ్డు మరమ్మత్తులు నిర్వహించగలని స్థానికులు కోరుచున్నారు.

## టీపిసిసి మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ అహ్మద్



**బీర్కూర్, అక్టోబర్ 14(పీసిడబ్ల్యూ న్యూస్):** టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బీర్కూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర టీపీసీసీ మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా అయినను కలిసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం స్థానం లభిస్తుందని ఇందుకు మహేష్ కుమార్ గౌడ్ నిదర్శనమని ఆయన అన్నారు.

## చిరుసంచి దశలో ఉన్న వరి వంగడాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

**● జిల్లా ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి...**



**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలములోని పొత్తూరు గ్రామము నందు చెరకు రవీందర్ రెడ్డి సాగు చేస్తున్న చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాలను (జె.జి.ఎల్. (28639)బీ డబ్ల్యూ.జి.ఎల్. (1537)బీ డబ్ల్యూ.జి.ఎల్. (1380)బీ ఆర్.ఎన్.ఆర్.(31479), ఆర్.ఎన్.ఆర్.(35008) మరియు కె.ఎన్. ఎమ్. (12368) రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల వివిధ పరిశోధన స్థానాలలో రూపొందించారు. ఇందులో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పోలస నుండి రూపొందించిన వరి వంగడం జె.జి.ఎల్. (28639) అను రకం (120) రోజుల పంట కాలం కలిగి ఉండి కొంతవరకు సుడిదోమ, అగ్గితెగులు మరియు కంకి నల్లిని తట్టుకుంటూ వానాకాలం మరియు యాసంగిలో సాగు చేయడానికి అనువుగా ఉండే అధిక దిగుబడినిచ్చే దొడ్డు గింజ రకం. అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ నుండి రూపొందించబడిన రకాలైన డబ్ల్యూ.జి.ఎల్. (1537) అనేది 125 (ఖరీఫ్)–135 (రబీ) రోజుల పంట కాలం కలిగి, అగ్గితెగులు, మెడ విరుపు తెగులు మరియు గింజ మచ్చ తెగులును కొంతవరకు తట్టుకుంటూ అధిక దిగుబడినిచ్చే దొడ్డు గింజ రకము. అలాగే డబ్ల్యూ.జి.ఎల్. (1380) అను రకము వానాకాలం సాగుకు అనుకూలంగా ఉండి (135) రోజుల పంట కాలం కలిగి ఉండి, మెడ విరుపు తెగులును తట్టుకుంటూ, కొంత వరకు అగ్గి తెగులు, కాండం కుళ్ళు తెగులు, గింజ మచ్చ తెగులు మరియు కంకి నల్లిని తట్టుకొని మంచి దిగుబడిని ఇచ్చే రకము. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ వారు రూపొందించిన ఆర్.ఎన్.ఆర్. (31479) అను రకము (125) రోజుల పంట కాలం కలిగి, జైశ్రీరామ్ రకాన్ని పోలి ఉండే అధిక దిగుబడిని ఇచ్చే మిక్కిలి సన్న రకం. ఆర్.ఎన్.ఆర్. (35008) అను రకము (125) రోజుల పంట కాలం కలిగి ఉండి లాంగ్ స్లెండర్ గింజ రకముతో ఉన్న దొడ్డు గింజ రకము. అదే విధంగా వ్యవసాయ పరిశోధన స్థానం, కునారం నుండి రూపొందించబడిన కె.ఎన్.ఎమ్. (12368) అను రకము వానాకాలం మరియు యాసంగి కాలాలలో సాగు చేయటానికి అనుకూలంగా ఉండి (125–130) రోజుల పంట కాల పరిమితి కలిగి ఉంటుంది. అలాగే కొంతవరకు అగ్గితెగులు, మెడవిరుపు తెగులును తట్టుకుంటుంది. ఈ రకాలకు సంబంధించిన విత్తనాలు సాగు చేయాలని ఆసక్తి గల రైతు సోదరులు విత్తనాల కొరకు పొత్తూర్ గ్రామానికి చెందిన శ్రీ. చెరకు రవీందర్ రెడ్డి (9676102982) ని సంప్రదించవచ్చు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**చిట్యాల, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో 2005 2006 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన 53 మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరుపుకున్నారు 19 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులందరూ పాఠశాలలోని తమ తరగతి గదుల లో నేర్చుకున్న పాఠాలను గుర్తుచేసుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ మా పాఠశాలను 1990 లో స్థాపించి 2024 సంవత్సరం వరకు 34 సంవత్సరాలు గా ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించినందుకు వారు ప్రభుత్వ ఉద్యోగులుగా సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ గా దేశ విదేశాల్లో స్థిరపడి సమాజానికి వారి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందని తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ 9 వ తారీఖున హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగిన కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్సీ టీచర్స్ రిక్రూట్మెంట్ లో ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్మెంట్ లెటర్స్ ని ఇచ్చారు అందులో కాకతీయ హై స్కూల్ మా పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఏడు గురు సామల రూప ఎస్ఎస్సి చింతకింది మీనాక్షి . ముప్పుడోజు కావ్య కత్తెరసాల మానస కల్వచర్ల దేవేంద్ర కలికోట ప్రకాష్ సామల భాస్కర్ ఏడుగురు విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు రావడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో 2005 –2006 ఎస్ఎస్సి batch చెందిన పూర్వ విద్యార్థులు బుర్ర ధనుంజయ్ అల్లం శ్రీకాంత్ ఆకుల శివ ఆకుల రాకేష్ చింతల హాస్య కొక్కుల రేష్మ గంపల శైలజ మధురకవి సృజన గోపగాని విష్ణు అరుణ మొదలగు 53 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గాజుల నందన్ స్మారక క్రికెట్ టోర్నీలో బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**మానకొండూర్, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేశవపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గాజుల నందన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.




## నూతన గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు...



**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన సత్తు మల్లయ్య పిలుపుమేరకు పదవి బాధ్యతలు చేపట్టే కార్యక్రమానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కార్యక్రమానికి హాజరై శాలువా కప్పి పూలమాల వేసి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



# ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ



స్వదేశంలో పాకిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ సిరీస్‌తో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చాడు. వన్డే ప్రపంచ కప్ 2023 విజయం తర్వాత కమ్మిన్స్ వన్డేల్లో తొలిసారి ఆడనున్నాడు. పాట్ కమిన్స్‌తో పాటు వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌కు స్టార్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా దూరమయ్యాడు. మరోవైపు స్టార్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. గత కొంత కాలంగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్న వీరిద్దరికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. యువ ఆటగాళ్లు జాక్ ఫ్రెసర్ ముక్‌గర్క్, కూపర్ కొన్నోలీలు పాక్ సిరీస్‌కు ఎంపికయ్యారు. కాగా ఈ సిరీస్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సన్నహాకాల్లో భాగంగా జరగనుంది. నవంబర్ 4న మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత రెండో వన్డే నవంబర్ 8న ఆడిలైడ్‌లో రెండో వన్డే, నవంబర్ 10న పెర్త్‌లో ఆఖరి వన్డే జరగనుంది. ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, జంపా

# భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉన్నాయి

**- న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్**



టీమిండియా బెంచ్ పటిష్టంగా ఉందని.. .. గాయాల వల్ల భారత జట్టుకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్ అన్నాడు. కీలక ఆటగాళ్లు లేకపోయినా ప్రత్యర్థి జట్టుకు గట్టి సవాలు విసరగల సత్తా రోహిత్ సేనకు ఉందని ప్రశంసించాడు. ముఖ్యంగా టెస్టుల్లో భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉండటం సానుకూల అంశమని పేర్కొన్నాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబరు 16(బుధవారం) నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో కివీస్ ప్రధాన కోచ్ గ్యారీ స్టెడ్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా.. ”గాయాల వల్ల ఆటగాళ్లు దూరమైతే.. మిగతా జట్ల లాగా టీమిండియాకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ఒక్క ఆటగాడు దూరమైతే అతడి స్థానంలో అంతే నైపుణ్యం గల మరొక ఆటగాడు వస్తాడు. టీమిండియా తగినన్ని ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో నైపుణ్యం, అనుభవం గల ఆటగాళ్లు ఎంతో మంది ఉన్నారు. టీమిండియా బ్రాండ్ క్రికెట్ వల్ల పర్యాటక జట్లకే ఎల్లప్పుడూ ఇబ్బంది. మాకు ఇక్కడ కఠిన సవాలు ఎదురుకాబోతోంది. అయితే, అత్యుత్తమ ఆట తీరుతో దానిని మేము అధిగమిస్తాం. ఉత్తమ తుదిజట్టుతో బరిలోకి దిగి అనుకున్న ఫలితాలు రాబడతాము. వైఫల్యాలు దాటుకుని.. గొప్పగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాము” అని గ్యారీ స్టెడ్ పేర్కొన్నాడు. కాగా టీమిండియా ఇటీవల బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి జోరు మీద ఉండగా.. న్యూజిలాండ్ మాత్రం శ్రీలంక చేతిలో 2-0తో వైట్‌వాష్‌కు గురైంది. ఇదిలా ఉంటే.. భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఇంకా అందుబాటులోకి రాలేదు. వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత గాయం కారణంగా జట్టుకు దూరమైన షమీ కివీస్ సిరీస్‌కూ దూరంగానే ఉండనున్నాడు.

# మేనేజ్‌మెంట్ టార్గెట్ చేసేది మాత్రం షహీన్ అఫ్రిదినే: పాక్ మాజీ క్రికెటర్



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో పేలవ ప్రదర్శన చేసిన పాకిస్థాన్ స్టార్ ఆటగాడు బాబర్ అజామ్‌తో పాటు షహీన్ అఫ్రీది, నసీం షా, సర్ఫరాజ్ అహ్మద్‌లపై వేటు పడిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు టెస్ట్‌ల కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ప్రకటించిన జట్టులో వీరికి చోటు దక్కలేదు. దీంతో ఈ నిర్ణయంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ ఆటగాడు బాసిత్ అలీ మాట్లాడాడు. మేనేజ్‌మెంట్ అసలు టార్గెట్ షహీన్ అఫ్రిది అని ఆరోపించాడు. 'ముల్తాన్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలంగా ఉండేలా వారికి నచ్చినట్టు ఏర్పాటు చేశారు. బాబర్ ఫామ్‌లో లేడు కాబట్టి అలాంటి పిచ్‌లో కూడా ఔట్ అయ్యాడు.. అది అతడి దురదృష్టం. కానీ ప్రతిసారి మేనేజ్‌మెంట్ టార్గెట్ చేసేది మాత్రం షహీన్ అఫ్రిదినే. అయితే ఈ సందర్భంగా షహీన్‌కి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఎవరు స్నేహితులో, ఎవరు శత్రువులో గుర్తించాలి. నవ్వుతూ మాట్లాడే వాళ్లందరూ మనవాళ్లు అవ్వరు' అంటూ చెప్పుకొచ్చాడు బాసిత్. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, నసీం షా.. ఈ ముగ్గురూ జట్టులోనే ఉండాలన్నాడు . 'బాబర్ అజామ్ అభిమానులు ఇప్పుడు ఏం చేస్తారో చూస్తాను. మీరు ఇప్పుడు బయటికి వచ్చి వారికి మద్దతుగా నిలవండి. మేనేజ్‌మెంట్ తప్పు చేసింది.. దాని గురించి ప్రశ్నించండి. దేశవాళీ మ్యాచ్‌లు లేనప్పుడు ఆ ముగ్గురికి విశ్రాంతి ఇవ్వడంలో అర్థం లేదు' అంటూ పిలుపునిచ్చాడు. మరోవైపు.. జట్టు నుంచి తొలిగించిన తర్వాత షహీన్ అఫ్రిది ఎక్స్ వేదికగా స్పందించాడు. రెండో టెస్ట్ ఆడనున్న పాకిస్థాన్ జట్టుకి శుభాకాంక్షలు తెలిపాడు. 'పాకిస్థాన్ జట్టుకి శుభాకాంక్షలు. మీరు బాగా ఆడాలని ఆకాంక్షిస్తున్నా. ఈ మ్యాచ్ కోసం మేమంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం' అంటూ రాసుకొచ్చాడు. ఇదిలా ఉండగా, పాక్-ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మంగళవారం (అక్టోబర్ 15న) ముల్తాన్ వేదికగా జరగనుంది.

# కోహ్లీకి మద్దతుగా నిలిచిన గౌతమ్ గంభీర్!



న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి పుంజుకుంటాడని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. విరాట్ ప్రపంచ స్థాయి క్రికెటర్ అని, అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం అతడిలో ఇప్పటికీ ఉందన్నాడు. కివీస్, ఆస్ట్రేలియాలతో జరిగే సిరీస్‌ల్లో కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి వస్తాడని గంభీర్ పేర్కొన్నాడు. 2024లో మూడు టెస్టులు ఆడిన విరాట్.. 50 ప్లస్ స్కోర్ సాధించలేకపోయాడు. దీంతో అతడి ఫామ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కోహ్లీకి గౌతీ మద్దతుగా నిలిచాడు. తాజాగా గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ%ఔ% 'విరాట్ కోహ్లీ పట్ల నా ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయి. అతడు ప్రపంచ స్థాయి క్రికెటర్. సుదీర్ఘకాలం గొప్పగా రాణించిన ప్లేయర్. అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం.. అతడిలో ఇప్పటికీ ఉంది. శ్రీలంకపై అరగేంట్రం చేసినప్పుడు కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేయడం నాకు గుర్తింది. అతడిలో పరుగుల దాహం ఎప్పటికీ ఉంటుంది. వచ్చే సిరీస్‌ల్లో భారీగా పరుగులు సాధించాలనే ఆకలితో ఉంటాడు. అదే అతన్ని ప్రపంచ స్థాయి క్రికెటర్‌గా చేసింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగే సిరీస్‌ల్లో విరాట్ తిరిగి ఫామ్‌లోకి వస్తాడు. ఒకసారి ఫామ్ అందుకుంటే స్థిరంగా రన్స్ చేయగలడని మాకు తెలుసు' అని చెప్పాడు. అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. తొలి టెస్టు బెంగళూరులో జరగనుంది. పూణే, ముంబైలలో 2, 3 టెస్టులు జరగనున్నాయి. ఆ తర్వాత నవంబర్‌లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్‌పై విరాట్‌కు మంచి రికార్డు ఉంది. కివీస్‌తో జరిగిన 11 టెస్టుల్లో (21 ఇన్నింగ్స్‌ల్లో) 45.57 సగటుతో 866 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ అత్యుత్తమ స్కోరు 211.

# ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో వరుసగా నాలుగో సెంచరీ

**- అభిమన్యు ఈశ్వరన్ అద్భుతమైన సెంచరీ ఇన్నింగ్స్**

రంజీ ట్రోఫీలో ఉత్తరప్రదేశ్ క్రికెట్ జట్టుపై బెంగాల్ క్రికెట్ జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్ అభిమన్యు ఈశ్వరన్ అద్భుతమైన సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతనికిది వరుసగా నాలుగో సెంచరీ. అంతకుముందు దులీప్ ట్రోఫీలో రెండో, మూడో మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించాడు. ఇరానీ కప్‌లోనూ తన బ్యాట్‌తో సెంచరీ సాధించాడు. అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో ఇది 27వ సెంచరీ. ఇక ప్రస్తుతం జరుగుతున్న రంజీలో బెంగాల్ పోటీలో తన పట్టును పూర్తిగా పటిష్టం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేసింది. అనంతరం ఉత్తరప్రదేశ్ జట్టు 292 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో ఈశ్వరన్, సుదీప్ ఛటర్జీ తొలి వికెట్‌కు 302 బంతుల్లో 212 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన సుదీప్ 93 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఔటైన తర్వాత ఈశ్వరన్ సెంచరీ పూర్తి చేశాడు. ఈశ్వరన్ దేశవాళీ క్రికెట్‌లో భారీగా పరుగులు సాధిస్తున్నాడు. అతను తన బ్యాట్‌తో 99 మ్యాచ్‌లలో 169 ఇన్నింగ్స్ లలో 50 సగటుతో 7,500 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఇందులో అతను 27 సెంచరీలు, 30 అర్ధ సెంచరీలు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 233 పరుగులు. ఇరానీ కప్‌లో ముంబై క్రికెట్ జట్టుపై 191 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అతను దులీప్ ట్రోఫీలో వరుసగా రెండు మ్యాచ్‌లలో 116, 157లి పరుగులు చేశాడు. అతను లిస్ట్-%ూ% క్రికెట్‌లో 88 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 86 ఇన్నింగ్స్‌లలో 3,847 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 23 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈశ్వరన్ భారత క్రికెట్ జట్టులో చాలాసార్లు ఎంపికయ్యాడు. కానీ., అతను అరంగేట్రం చేయలేకపోయాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ముఖ్యమైన వ్యక్తిగత కారణాల వల్ల రోహిత్ శర్మ మొదటి లేదా రెండవ మ్యాచ్‌లో ఆడలేడని అందిన సమాచారం మేరకు తెలుస్తోంది. దింతో ఈశ్వరన్‌ను బ్యాకప్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా జట్టులో భాగం చేయవచ్చు. ఈ ట్రోఫీకి ముందు భారత్-ఎ, ఆస్ట్రేలియా-ఎ మధ్య సిరీస్ కూడా జరగనుంది. అప్పుడు ఈశ్వరన్ ఆస్ట్రేలియాలో ఉంటాడు. శుభమాన్ గిల్, %ఖూ% రాహుల్ ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో మిడిల్ ఆర్డర్‌లో ఆడుతున్నారు.

# ముంబై జట్టులో భారీ మార్పులు ఖాయం..

**- టీమిండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా**



ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. హెడ్ కోచ్ మార్క్ బౌచర్ స్థానంలో మహేల జయవర్ధనే వచ్చాడు. ఐపీఎల్ 2024లో బౌచర్ కోచ్‌గా ఉన్నప్పుడు రోహిత్ శర్మని కెప్టెన్‌గా తొలగించి.. హార్దిక్ పాండ్యాని నియమించిన విషయం తెలిసిందే. హార్దిక్ ఫామ్‌లో లేకపోవడం, జట్టులో సమన్వయ లోపంతో ముంబై పాయింట్ల పట్టికలో చివరి స్థానాని పరిమితమైంది. గత కొద్దిరోజులుగా రోహిత్ జట్టుని వీడతాడనే వార్తలు సోషల్ మీడియాలో వస్తున్నాయి. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా స్పందించాడు. ముంబై ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లని రిటైన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని తెలిపాడు. కీలక ప్లేయర్లను అతిపెట్టుకోవడానికి రూ.79 కోట్లు వెచ్చించినా.. ముంబై ఫ్రాంచైజీకి ఎలాంటి నష్టం లేదన్నాడు. 'మహేల జయవర్దనే తిరిగి ముంబై జట్టులోకి వచ్చాడు. దీంతో జట్టులో మార్పులు చోటుచేసుకుంటాయి. హార్దిక్ పాండ్యా ఫామ్‌లోకి వచ్చాడు. కాబట్టి ఐదుగురు కీలక ఆటగాళ్లని రిటైన్ చేసుకొని ఒకరిని అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా తీసుకునేందుకు ముంబై చూస్తుంది. హార్దిక్ సహా రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మ లేదా ఇషాన్ కిషన్‌ని రిటైన్ చేసుకొనే ఛాన్స్ ఉంది. అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా నెహాల్ వధేరాని తీసుకోవాలని భావిస్తోంది. వీరికి రూ.79 కోట్లు వెచ్చించి.. మిగతా మొత్తంతో వేలానికి వెళ్తుందని అనుకుంటా' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. 'మహేల జయవర్ధనే గొప్ప ఆటగాడు. బ్యాటర్, కెప్టెన్‌గా శ్రీలంకకు ఎన్నో విజయాలు అందించాడు. అతడికి ముంబైతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. బౌలింగ్ కోచ్‌గా పరాస్ మాంబ్రేని నియమించడం మంచి విషయం. గత సీజన్‌లో జట్టు బౌలింగ్ ప్రదర్శన ఏమాత్రం బాగాలేదు. ముంబైకి బౌలింగ్ కోచ్ అవసరం. అందుకే పరాస్‌ను తీసుకుంది' అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 వేలం నవంబర్ చివరలో జరిగే అవకాశాలు ఉన్నాయి. రిటైన్ జాబితాను సమర్పించేందుకు ఈ నెల ఆఖరి గడువు.

# మళ్లీ అవకాశం వస్తుందని ఊహించలేదు: శాంసన్

శ్రీలంక టీ20 సిరీస్‌లో రెండు మ్యాచుల్లో డకౌట్ కావడంతో.. టీమిండియాలో మళ్లీ ఆడే అవకాశం వస్తుందని తాను అస్సలు ఊహించలేదని బ్యాటర్ సంజూ శాంసన్ అన్నాడు. తనపై నమ్మకం ఉంచిన మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపాడు. భారత జట్టులో ప్రతి స్థానానికి తీవ్రమైన పోటీ ఉందని, మంచి ప్రదర్శన చేస్తే జట్టులో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేం కాదని సంజూ పేర్కొన్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20 సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. 47 బంతుల్లోనే 111 పరుగులు బాదాడు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సంజూ శాంసన్.. మేనేజ్‌మెంట్ నుంచి వచ్చిన సపోర్ట్‌తోనే తాను బాగా ఆడిగాలిగా అని చెప్పాడు. 'బంగ్లాదేశ్ సిరీస్ ప్రారంభానికి మూడు వారాల ముందే మేనేజ్‌మెంట్ నుంచి నాకు ఓ మెసేజ్ వచ్చింది. బంగ్లా సిరీస్‌లో ఓపెనింగ్ చేయాల్సి ఉంటుందని కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సహాయక కోచ్ అభిషేక్ నాయర్ చెప్పారు. ప్రాక్టీస్ కోసం సమయం ఇచ్చారు. వెంటనే రాజస్థాన్ రాయల్స్ అకాడమీకి వెళ్లిపోయా. కొత్త బంతిని ఎదుర్కొన్నా. ఆ సన్నద్ధత నాకు సాయపడింది. గతంలో కంటే ఈసారి అదనంగా 10 శాతం సన్నద్ధమై వచ్చా. మేనేజ్‌మెంట్‌తో కమ్యూనికేషన్ కూడా మెరుగైన ప్రిపరేషన్‌కు ఉపయోగపడింది' అని సంజూ తెలిపాడు.'బంగ్లా సిరీస్‌కు ముందు శ్రీలంక సిరీస్‌లో రెండు మ్యాచుల్లో డకౌట్ అయ్యాను. దాంతో తదుపరి సిరీస్‌లో ఆడే అవకాశం వస్తుందని నేను అస్సలు ఊహించలేదు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. దూకుడుగా బ్యాటింగ్ చేసి.. ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాలనే లక్ష్యంతోనే ఆడాం. తొలి మ్యాచ్ నుంచి ఇదే ఫాలో అయ్యాం. మూడో టీ20లో సెంచరీ చేయడం ఆనందంగా ఉంది. భారత జట్టులో ప్రతి స్థానానికి తీవ్ర పోటీ ఉంది. మంచి ప్రదర్శన చేస్తే జట్టులో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేం కాదు. దేశం కోసం ఆడేటప్పుడు ఒత్తిడి ఉంటుంది. నా సామర్థ్యం ఏంటో నాకు తెలుసు' అని సంజూ శాంసన్ చెప్పాడు.






# కంగువా డబ్బింగ్‌లో ఎఐ ఉపయోగం

## - నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పటానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సందీప్ కిషన్ హీరోగా మజాకా

ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాథరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాథరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాథరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాథరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రవితేజ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల రవితేజకు ఆపరేషన్ జరగడం వల్ల, ఆ సినిమా షూటింగ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే ఫిబ్రవరి, మార్చ్ నాటికి రవితేజ సినిమా షూటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో రవితేజ సినిమా విడుదల అవుతుంది. ఆ తరవాత నక్కిన సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా నక్కిన 'మజాకా' కూడా వచ్చేస్తుంది.



# కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు


## - ప్రభాస్ మూవీలో నా బదులు కాజల్ ఎంపిక - అలనాటి విషయాలను పంచుకున్న నటి రకుల్



ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్– కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు.గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.

# స్టార్ హీరో మూవీల సందడి

## - దసరాతో టీజర్లు, పోస్టర్ల విడుదల




దసరా సందర్భంగా పలు సినిమాల టీజర్‌లు విడుదలయ్యాయి. ఇందులో విశ్వంభర ముందుంటుంది. విర్రవీగుతున్న అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధం ఏ రూపంలో వచ్చిందో తెలియాలంటే 'విశ్వంభర' చూడాల్సిందే. చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. కునాల్ కపూర్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వశిష్ఠ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మాతలు. విక్రమ్ రెడ్డి సమర్పకులు. ఈ సినిమా టీజర్‌ని దసరా సందర్భంగా విడుదల చేశారు. 'విశ్వాన్ని అలుముకున్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని కూడా సృష్టిస్తుంది' అంటూ మొదలయ్యే టీజర్‌లో విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేశారు. సోషియో ఫాంటసీ కథతో రూపొందుతున్న చిత్రమిది. అనుకున్నట్టుగానే ఈ సినిమా విడుదలని, రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. ముందుగా ఈ సినిమాని క్రిస్మస్‌కు విడుదల చేయాలనుకున్న విషయం తెలిసిందే. కానీ పంపిణీదారుల కోరిక మేరకు సంక్రాంతికి వాయిదా వేస్తున్నట్టు నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా నిర్మాణంలో ఉన్న భారీ బ్జడెట్ చిత్రమిది. అంచనాలున్న ఇలాంటి సినిమాలు క్రిస్మస్ కంటే సంక్రాంతికి వస్తేనే బాగుంటుందని నాతో సహా పంపిణీదారులంతా భావించాం. ఇదే విషయాన్ని కథానాయకుడు చిరంజీవితోనూ, యు.వి.క్రియేషన్స్ నిర్మాతలు వంశీ, ప్రమోద్, విక్రమ్‌తోనూ పంచుకున్నాం. వాళ్లు సానుకూలంగా స్పందించి, సంక్రాంతికి విడుదల చేయాలనుకున్న 'విశ్వంభర'ని వాయిదా వేశారు. 'గేమ్ ఛేంజర్' కోసం వాళ్లు తీసుకున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు' అన్నారు. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' వచ్చే ఏడాది జనవరి 10న విడుదల కానుంది. ఇందులో రామ్‌చరణ్‌కి జోడీగా కియారా అద్వాణీ నటించారు. ఇకపోతే బాలకృష్ణ 109వ చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబీ కొల్లి దర్శకత్వంలో... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమా పేరుతోపాటు, టీజర్‌ని దీపావళికి విడుదల చేయనున్నట్టు చిత్రబృందం తెలిపింది. దసరా సందర్భంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. అందులో బాలకృష్ణ గుర్రంపై స్వారీ చేస్తూ, రాజసంతో కనిపించారు. బాలకృష్ణ శైలి మాస్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలకృష్ణ – బోయపాటి శ్రీను మరోసారి చేతులు కలుపుతున్నారు. విజయవంతమైన ఈ కలయికలో నాలుగో చిత్రం ఈ నెల 16న ప్రారంభం కానుంది. 'సింహా', 'లెజెండ్', 'అఖండ' తర్వాత రూపొందుతున్న ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్, ఎమ్.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మాతలు. ఇకపోతే పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'హరిహర వీరమల్లు' పనులు చకచకా సాగుతున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ పునః ప్రారంభమైన సంగతి తెలిసిందే. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ నిక్ పావెల్ నేతృత్వంలో భారీ యుద్ధ సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఈ నెల 14 నుంచి మరో షెడ్యూల్ ఆరంభం కానుంది. ఈ సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడారు. ఆ పాటని త్వరలోనే విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. నవంబరు 10 నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకోనున్న ఈ సినిమాలో పవన్‌కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఎ.దయాకర్ రావు నిర్మాత. ఎ.ఎం.రత్నం సమర్పకులు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమాలోని తొలి భాగం మార్చి 28న తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఇకపోతే విజయవంతమైన 'దసరా' తర్వాత ఆ కలయికలో మరో చిత్రం శనివారం మొదలైంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాని ఎస్.ఎల్.వి.సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. 'దసరా' సినిమాలోనే నానిని మాస్ అవతారంలో చూపించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈసారి మరో కొత్త రకమైన పాత్రని తీర్చిదిద్దారని, వీరోచితంగా కనిపించే ఆ పాత్ర కోసం నాని ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్నారని సినీ వర్గాలు తెలిపాయి. నాని కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా, 'దసరా' చిత్రం కంటే వంద రెట్లు అధికంగా ప్రభావం చూపిస్తుందని చిత్రబృందం ఓ ప్రకటనలో తెలిపింది. కథానాయకుడు రామ్ పోతినేని 22వ చిత్రం మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనుంది. దసరా సందర్భంగా శనివారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించింది నిర్మాణ సంస్థ. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేశ్‌బాబు పచ్చిగొల్ల ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. 'రామ్ కెరీర్‌లో ఓ మైలురాయిలా నిలిచే చిత్రమిది. ఈమధ్య కాలంలో యాక్షన్ ప్రధానమైన సినిమాల్లో ఎక్కువగా నటించిన రామ్ ఇందులో ఓ విభిన్నమైన పాత్రలో సందడి చేస్తారు. సున్నితంగా హృదయాల్ని స్పృశించే అంశాలు, భావోద్వేగాలున్న ఈ కథని దర్శకుడు తీర్చిదిద్దిన విధానం చాలా బాగుంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తామని సినీ వర్గాలు తెలిపాయి. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా మరో చిత్రాన్ని నిర్మిస్తోంది. 'కోహినూర్' పేరుతో రూపొందుతున్న ఈ చిత్రానికి రవికాంత్ పేరేపు దర్శకుడు. ఇదివరకు ఆయన... సిద్ధుతో కలిసి 'కృష్ణ అండ్ హిజ్ లీల' తెరకెక్కించారు. ఈసారి కోహినూర్ వజ్రాన్ని తిరిగి తీసుకురావడం అనే అంశం ఆధారంగా సోషియో ఫాంటసీ కథతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. అమర్‌దీప్, లిషి గణెళిశ్ కల్లపు జంటగా సాయివర్మ దాట్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నా నిరీక్షణ'. చైతన్యవర్మ, రమ్య ప్రియ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పి.సంతోష్ రెడ్డి నిర్మాత. ఈ చిత్రం విజయ దశమి రోజున హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్‌నివ్వగా, రాజా రవీంద్ర స్క్రిప్ట్ అందజేశారు. నిర్మాత గణపతి రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత సురేశ్‌బాబు, నటుడు రాజా రవీంద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్శకుడు మాట్లాడుతూ రెండు జంటల చుట్టూ సాగే కథ ఇది. తప్పకుండా ప్రేక్షకులకు మంచి అనుభవాన్ని పంచుతామన్నారు. పాత, కొత్తతరం నటుల మేళవింపుతో సీనియర్ దర్శకుడు పి.సునీల్‌కుమార్ రెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం 'కాక్రోచ్'. విశాఖపట్నం నేపథ్యంలో సాగే ఓ ప్రేమకథతో దీన్ని రూపొందిస్తున్నారు. విజయదశమి సందర్భంగా సినిమా పేరుని, ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ కథాంశం విభిన్నంగా ఉంటుందని, ఈ కథకి 'కాక్రోచ్' అనే పేరు ఎందుకు పెట్టామన్నది తెరపైనే చూడాలన్నారు దర్శకుడు.